

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 2 మార్చి 2026 12 పేజీలు

# ప్రథమ పౌరునికి ప్రధాన సవాల్

## పరిష్కారం నోచుకోని డంపింగ్ యార్డ్ సమస్య



- డంపింగ్ యార్డ్ దుమారం... మేయర్‌కు అగ్నిపరీక్ష!
- స్మార్ట్ సిటీలో చెత్త కుప్పలే ప్రధాన సమస్య
- పొగమంచులో ఊపిరాడక విలవిలలాడుతున్న కాలనీలు
- రూ.16 కోట్ల యంత్రాలు పనికిరాకుండా పోయిన వైనం
- బీజేపీ పాలకవర్గానికి పెద్ద సవాల్‌గా మారిన డంప్ యార్డ్
- శాశ్వత పరిష్కారం ఎప్పుడు? ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎప్పుడు?

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ స్మార్ట్ సిటీగా పేరొందినా... నగర నడిబొడ్డున ఉన్న డంపింగ్ యార్డ్ మాత్రం ప్రజలకు నిత్య కష్టాల కేంద్రంగా మారింది. సాయంత్రం అయితే చాలు రావణకాష్టంలా మంటలు, దట్టమైన పొగ... కోతిరాంపూర్, బొమ్మకల్, బైపాస్ రోడ్డు, రామచంద్రాపురం, కట్టరాంపూర్, అల్గనూర్, అల్కాపురి వంటి కాలనీలు పొగమంచుతో కమ్ముకుపోతున్నాయి. శ్వాసకోశ సమస్యలు, దుర్వాసన, అస్వచ్ఛతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో శివారు డివిజన్లలో నిరసనలు, ధర్నాలు నిత్యకృత్యమయ్యాయి. 2లో



### సిపి అధికార దుర్వినియోగం, అవినీతిఆధారాలు

# త్వరలో బయటపెడతా

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



సూర్య, హుజురాబాద్

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికార దుర్వినియోగం, అవినీతి, అధికారాల అతిక్రమణ వంటి అనేక అంశాలపై ఆధారాలతో త్వరలోనే బయటపెడతానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ వాహనాల దుర్వినియోగంకు సిపి పాల్పడ్డారని, హైదరాబాద్‌లో ఒక ఇన్నోవా క్రిస్టా వాహనం ఏర్పాటు చేసి, కరీంనగర్‌కు చెందిన కానిస్టేబుళ్లను డ్రైవర్లుగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఆ వాహనాన్ని ఐఆర్ఎస్ అధికారి వికాస్ అగర్వాల్ తండ్రికి (మిగతా 2లో)

# ధర్మారంలో క్రీడా మైదానం ఏర్పాటుకు చర్యలు



- మేడారంను 100శాతం సోలార్ గ్రామంగా ఏర్పాటు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య ధర్మారం 2లో

### సుదీర్ఘ విరామం తర్వాత

# సొంతగడ్డపై అడుగుపెట్టిన మల్లోజుల వేణుగోపాల్

## - అన్న ఆరోగ్యంపై ఆరా.. - భారీ భద్రత మధ్య పరామర్శ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

దశాబ్దాల పాటు అజ్ఞాతంలో గడిపి, విప్లవ పంథాలో అగ్రనేతగా కొనసాగిన మల్లోజుల వేణుగోపాల్ ఆదివారం తన సొంతగడ్డపై అడుగుపెట్టారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తన అన్నను పరామర్శించేందుకు ఆయన పెద్దపల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. ఇటీవల లొంగిపోయిన ఆయన మొదటిసారిగా తన గ్రామానికి రావడంతో జిల్లా వ్యాప్తంగా ఇది చర్చనీయాంశమైంది. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా అడవి బాట పట్టిన వేణుగోపాల్‌ను చూసేందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు వేయికళ్లతో ఎదురు చూశారు. ఇంటికి చేరుకున్న వేణుగోపా ల్‌ను



చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న అన్నను పలకరిస్తున్న సమయంలో అక్కడి వాతావరణం కన్నీటి పర్యంతమైంది. అన్న ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య చికిత్సల వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఆయన, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేణుగోపాల్ రాక నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్దపల్లిలోని ఆయన (మిగతా 2లో)



# ప్రథమ పౌరునికి ప్రధాన సవాల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గతంలో రూ.16 కోట్లతో రీసైక్లింగ్ యంత్రాలు ఏర్పాటు చేసినా... అవి వాడకంలో లేక చిలుమ్పట్టి పనికిరాకుండా పోయాయి. ఆధునిక సాంకేతికత లేకపోవడం, చెత్తను శాస్త్రీయంగా నిర్వహించకపోవడం వల్ల సమస్య మరింత ముదిరింది. తాత్కాలిక చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు. ఫైర్ ఇంజిన్లు రావడం, మంటలు ఆర్పడం ఒక రొటీన్ వ్యవహారంగా మారింది.



**- హామీలు ఇచ్చిన పార్టీకి ఇది అగ్నిపరీక్షగా మారింది.**

పాలకపీఠం అధిరోహించడం ఒకటి... అక్కడి సమస్యలను ఛేదించి ప్రజల్లో విశ్వాసం గెలుచుకోవడం మరోటి. డంపింగ్ యార్డ్ సమస్యపై బీజేపీ పాలకవర్గం ఎంతవరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది? కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో శాశ్వత పరిష్కారం చూపగలదా? లేకపోతే ఇదీ మరో ఎన్నికల హామీగానే మిగిలిపోతుందా? అన్న చర్చ నగరవ్యాప్తంగా ప్రారంభమైంది. స్మార్ట్ సిటీ హోదాకు తగిన విధంగా శాస్త్రీయ వ్యర్థ నిర్వహణ వ్యవస్థను అమలు చేసి, రీసైక్లింగ్ యంత్రాంగాన్ని ఆధునికీకరించి, డంప్ యార్డ్‌ను నగర పరిధి వెలుపలికి తరలించడం వంటి ధైర్య నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజల విశ్వాసం నిలుస్తుంది. లేదంటే "గ్రామ స్వరాజ్యం, అభివృద్ధి" అన్న



నినాదాలు కేవలం మాటలుగానే మిగిలిపోతాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే... కరీంనగర్ ప్రథమ పౌరుడు, స్థానిక కేంద్ర మంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని ఈ ప్రధాన సవాల్‌ను స్వీకరిస్తారా? లేక డంపింగ్ యార్డ్ సమస్య మరోసారి ప్రజలే మోసే భారమవుతుందా? సమాధానం కోసం నగర ప్రజలు వేచి చూస్తున్నారు.

## సిపి అధికార దుర్వినియోగం, అవినీతి

# ఆధారాలు త్వరలో బయటపెడతా

**(మొదటి పేజీ తరువాయి)**

కేటాయించారని,రోజూ ఆయనను కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ వాహనం, కానిస్టేబుళ్లను వినియోగిస్తున్నారని అన్నారు. సాధారణ సివిల్ పౌరుడికి ప్రభుత్వ వాహనం ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు.

**- కుటుంబ సభ్యులకు ప్రత్యేక సదుపాయాలు...**

కమిషనర్ తన అన్న, తన భార్య విధుల కోసం ప్రభుత్వ వాహనాలు, పోలీస్ బందోబస్తు వినియోగిస్తున్నారని, ఇలా చేయడానికి ఆయనకు ఉన్న అధికారం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక, రేషన్ బియ్యం, గుట్కా దందాల్లో వసూళ్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఏసిపి విజయ్ కుమార్, సిఐ సృజన్ రెడ్డి, ఎంటిటి కిరణ్ వంటి అధికారులు డబ్బులు వసూలు చేసి కమిషనర్‌కు అందజేస్తున్నారని ఆరోపించారు. వీణవంకలో ఒక క్వారీ యజమాని, ల్యాండ్ ఓనర్ మధ్య వివాదంలో నేరుగా జోక్యం చేసుకుని సెటిల్‌మెంట్ చేశారని పేర్కొన్నారు.

**- హోంగార్డుల బదిలీలు**

**- భారీ అవినీతి...?**

ఇటీవల 337 మంది హోంగార్డులను బదిలీ చేశారని, వాటిలో అవినీతి జరిగిందని, జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాల నుండి ఒక్కో హోంగార్డు నుండి రూ. 1 లక్ష వసూలు చేసి కరీంనగర్‌కు బదిలీ చేశారని ఆరోపించారు. మొత్తం రూ. 1.86 కోట్లు వసూలు చేశారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో కొత్తగా ప్రారంభమైన " ఎస్ ఎస్ ఫ్రైడ్ " మాల్‌కు ఎన్‌ఓసి క్లియర్ చేయడానికి రూ. 25 లక్షలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. తన కుటుంబ సభ్యులతో



కలిసి దాబాలో భోజనం చేసిన బిల్లును స్థానిక అధికారులతో కట్టిస్తున్నారని ఆరోపించారు. సిపికి సంబంధించిన వ్యవహారాలు డీజీపీ శివధర్ రెడ్డి కి ఈ విషయాలు తెలిసి జరుగుతున్నాయా....? లేక తెలియకుండా జరుగుతున్నాయా....? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు కరీంనగర్ సిపి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే తన వద్ద ఉన్న వీడియో ఆధారాలను బయటపెడ తానని హెచ్చరించారు. ఐపీఎస్ అధికారుల పట్ల గౌరవంతో ఇప్పటి వరకు బయటపెట్టలేదని, కానీ చర్యలు తీసుకోకపోతే ప్రజల ముందుకు తీసుకువస్తానని స్పష్టం చేశారు.



## ధర్మారంలో క్రీడా మైదానం ఏర్పాటుకు చర్యలు

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలో క్రీడా మైదానం కొరకు కేటాయించిన స్థలాన్ని 15 రోజుల్లో చదును చేసి క్రికెట్, వాలీబాల్ ,వాకింగ్ ట్రాక్ కు అనుగుణంగా తీర్చిదిద్దాలని మంత్రి అధికారులకు సూచించారు. రాజకీయంగా జన్మనిచ్చిన ధర్మారం మండలం పై ప్రత్యేక ప్రేమ ఉంటుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సోలార్ పథకాన్ని నంది మేడారం గ్రామస్తులు 100 శాతం ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి చొరవతో మేడారం గ్రామం 100శాతం సోలార్ గ్రామంలో ఎంపిక అయిందని మంత్రి వివరించారు.గ్రామంలో తొలి విడతలో గృహ అవసరాలకు 1486 విద్యుత్ కనెక్షన్లు కు రెండు కిలో వాట్స్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో 628 కరెంట్ వ్యవసాయ పెంపు సెట్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం గ్రామాన్ని 100 శాతం సోలార్ వినియోగం గ్రామంగా మార్చడానికి ప్రభుత్వం రూ. 51 కోట్లు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్తు లైన్ల మార్పిడి కోసం రూ. 36 లక్షలు కేటాయించడం మంత్రి వివరించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా బోర్ బావులు తవ్వించామని 80 మందికి మేడారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.

## సుదీర్ఘ విరామం తర్వాత సొంతగడ్డపై అడుగుపెట్టిన మల్లోజుల వేణుగోపాల్

**(మొదటి పేజీ తరువాయి)**

నివాస పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని, కట్టుదిట్టమైన నిఘా ఉంచారు.వేణుగోపాల్ వస్తున్నారన్న వార్త తెలియడంతో ఆయన పాత స్నేహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నివాసం వద్దకు చేరుకున్నారు. దశాబ్దాల క్రితం తాము కలిసి గడిపిన రోజులను గుర్తు చేసుకుంటూ పలువురు ఆయనను ఆత్మీయంగా పలకరించారు. లొంగిపోయిన తర్వాత ఆయన భవిష్యత్తు ప్రణాళికలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అందరినీ చిరునవ్వుతో పలకరించిన వేణుగోపాల్, పాత పరిచయాలను నెమరువేసుకున్నారు.మల్లోజుల సోదరులంటే ఒకప్పుడు విప్లవోద్యమంలో కీలక పాత్ర పోషించిన వారు. అగ్రనేతగా ఉండి అడవి బాట పట్టిన వేణుగోపాల్, లొంగుబాటు అనంతరం సామాన్య పౌరుడిగా తన కుటుంబ సభ్యుల మధ్యకు రావడం ఒక చారిత్రక ఘట్టంగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్నప్పటికీ, ఆ నివాసంలో మాత్రం ఆత్మీయతలు, అనుబంధాల కలయిక స్పష్టంగా కనిపించింది.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ, సమాజ ఆరోగ్యం.

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - మహిళా పోలీస్ లకి హెల్త్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ పై అవగాహన సదస్సు.**

**సూర్య జగిత్యాల**

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య రక్షణకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.మహిళలలో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా ఏవిధంగా గుర్తించడం ఈ యొక్క క్యాన్సర్ లు రావడానికి గల కారణాలు, ఈ యొక్క క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవలసిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల సహకారంతో ఆదివారం స్థానిక ఐ ఏ హాల్‌లో జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు, హెల్త్ క్యాంప్‌ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ యొక్క సర్వికల్ క్యాన్సర్ ద్వారా ప్రతి ప్రతి సంవత్సరం వేలాది మంది మహిళలు చనిపోవడం జరుగుతుందని క్యాన్సర్‌ను




ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తోటి మహిళలకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వైద్య నిపుణులు మహిళల్లో ఎక్కువగా కనిపించే సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రారంభ లక్షణాలు, నివారణ చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు. అలాగే, ప్రతి మహిళా సిబ్బంది సంవత్సరానికి కనీసం ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు గూడూరి హేమంత్, ప్రవీణ్ కుమార్, పద్మిని, శ్రీలత, రజిత, ఎస్.ఐ గీత,మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కొంపల్లి శ్వేత రమన్ కు ఆత్మీయ సన్మానం..

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కార్పొరేషన్ 53వ డివిజన్ కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించిన కొంపల్లి శ్వేత రమణ్‌ను ఆదివారం అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ హడక్ కమిటీ , విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, మిత్రులు, డివిజన్ ప్రజలు ఘనంగా సన్మానించారు. డివిజన్ లోని అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కార్పొరేటర్‌గా గెలుపొందిన శ్వేత రమణ్‌ను శాలువాతో సన్మానించి పూల మాలవేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ ప్రజా సేవలో శ్వేత రమణ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, డివిజన్ అభివృద్ధికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలందరికీ, ఎల్లవేళలా అండగా ఉంటున్న మిత్రులకు రుణపడి ఉంటానని కార్పొరేటర్ శ్వేత రమన్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎడ్ల రాధా కిషన్, ఎడ్ల రామ శంకర్, దామెర రామస్వామి, గాదం రవి, ఎడ్ల కుమార్, పిట్టల రామాంజరావు,దామెర రాజేశ్వర్, రొడ్డ జగదీశ్వర్, శేఖర్, పిట్టల నరసింహం, కాసు శ్రావణ్ కుమార్ రాజ్, ఎనుముల చంద్రశేఖర్, హరికృష్ణ,దసరం శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 2 మార్చి 2026



# ప్రజల మధ్యే నూతన సర్పంచ్-సమస్యల పరిష్కారంలో ముందంజ

**- ప్రతి రోజు గ్రామంలో పర్యటిస్తూ సమస్యల గుర్తింపు - ప్రజల ప్రశంసలు అందుకుంటున్న ప్రజానాయకుడు**

**- ప్రతి నెల మొదటి ఆదివారం శ్రమదానం కార్యక్రమంకి ప్రణాళిక సిద్ధం**

**- ప్రత్యేక కాలువల ద్వారా 10 రోజుల్లో పంట పొలాలకు నీరు**

**సూర్య‌ముస్తాబాద్**

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన బంధనకల్ సర్పంచ్ చిగురు నరేష్ ప్రతి రోజు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నారు.గెలిచిన వెంటనే కార్యాలయంలో కూర్చోవడం కాకుండా గ్రామంలోని ప్రతి వీధి,ప్రతి కాలనీని సందర్శిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.గ్రామంలో ఎక్కడైనా మురుగు కాలువలు మురికిగా ఉండటం,వీధి దీపాలు పనిచేయకపోవడం,తాగునీటి సమస్యలు, రహదారుల దుస్థితి వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇస్తున్నారు.కొన్నిచోట్ల వెంటనే తాత్కాలిక పరిష్కారాలు చేసి, దీర్ఘకాలిక చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగలుగుతున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు."ఇంతగా గ్రామంలో తిరిగి మా సమస్యలు అడిగి తెలుసుకునే సర్పంచ్ని ఎప్పుడూ చూడలేదు"అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.స్వచ్ఛ గ్రామం,వెలుగుల గ్రామం,నీటి సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్, యువతతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. పాఠశాలల పరిశుభ్రత,చెట్ల నాటడం, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెంపొందించడం వంటి చర్యలు చేపడుతున్నారు.ఇలా ప్రజలతో మమేకమై సేవా దృక్పథంతో పనిచేస్తున్న నూతన సర్పంచ్‌కు గ్రామ ప్రజలలో "ఉత్తమ సర్పంచ్"గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. గ్రామ అభివృద్ధి దిశగా ఆయన తీసుకుంటున్న చర్యలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి.



**- "శ్రమదానం చేద్దాం**

**- గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం"...**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా "శ్రమదానం చేద్దాం – గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం" అనే ప్రణాళికను ప్రతి నెల మొదటి ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధం చేశారని,ఆ రోజు ప్రజలందరూ,పాలకవర్గ సభ్యులందరూ కలిసి మూడు గంటల సమయం కేటాయించాలన్నారు. ప్రణాళికతో గ్రామంలోని సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ఈ నినాద లక్ష్యం.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని,గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

**- పంట పొలాలకు 10 రోజుల్లో నీరు**

**- మల్లన్నసాగర్,రంగనాయకసాగర్ నుంచి ప్రత్యేక కాలువల ద్వారా సరఫరా**

కాలువల మరమ్మత్తులు పూర్తికాకపోయినా,ప్రత్యేక ప్రత్యామ్నాయ కాలువల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. మల్లన్నసాగర్,రంగనాయకసాగర్ జలాశయాల నుంచి నీటిని తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని అత్యవసర చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వచ్చే పది రోజుల్లోగా నీరు పొలాలకు చేరేలా కార్యాచరణ రూపొందించామని వివరించారు.పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటి సరఫరా అందిస్తామని భరోసా ఇచ్చారు.దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# యాదవులు ఐకమత్యంతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- యాదవ ప్రజాప్రతినిధులకు సన్మానం - యాదవ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**

యాదవులు రాజకీయ, ఆర్థిక,విద్యా, సామాజిక రంగాలలో ఐకమత్యంతో రాణించిఉన్నత స్థానాలకు ఎదగాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ఆకాంక్షించారు.ఆదివారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక ఎన్నికలలో గెలుపొందిన కొత్తపల్లి, కోళ్లమద్ది యాదవ ప్రజాప్రతినిధులను శాలువాలతో యాదవ నాయకులతో కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ ఉప సర్పంచ్ ప్రియంక- శ్రవణ్ యాదవ్,రాజుపేట



ఉప సర్పంచ్ రాజశేఖర్ యాదవ్, వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య చిలుక సంతోష శ్రీనివాస్ బొల్లారపు బాలమని బొల్లారపు మధు యాదవ్ రాజుపేట వార్డు సభ్యులు ముడికే సురేష్ యాదవ్ ముడికే ప్రసాద్ యాదవ్ ముడికే దేవవ్వ కొలమద్ది వార్డు సభ్యులు అగ్గతి లక్ష్మి దేవేందర్ యాదవ్‌లను యాదవ నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవుల మల్లేశం యాదవ్ మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ మల్లుపల్లి సర్పంచ్ బొల్లు సత్తయ్య యాదవ్ నాయకులు గొడుగు దేవయ్య యాదవ్ బీనవేని శ్రావణ్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అగ్గతి పోశయ్య మామిండ్ల రాజు యాదవ్ మండల కమిటీ సభ్యులు వెంకట యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ ముడికే రాజయ్య బండి రాజయ్య బండి సత్యం అగ్గతి రమేష్ యాదవ్ పొన్నవేణి మల్లయ్య కొండ్లలఎల్లయ్య ముడికే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోలో కోనరావుపేట విద్యార్థుల ప్రతిభ

**- 7 బంగారు, 6 వెండి, 12 కాంస్య పతకాలతో సత్తా చాటిన యువ క్రీడాకారులు**

**సూర్య కోనరావుపేట**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో కోనరావుపేట మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 25 పతకాలు సాధించి సత్తా చాటారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్‌లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "తైక్వాండో ఛాంపియన్షిప్-2026" పోటీల్లో ఈ ఘనత సాధించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం-కోనరావుపేట మండల విద్యార్థులు మొత్తం 7 బంగారు, 6 వెండి, 12 కాంస్య పతకాలు గెలుచుకున్నారు.కయోరుగి (కొట్లాట) విభాగంలో శరణ్య, వైష్ణవి, రుచిత బంగారు పతకాలు సాధించారు.విన్యాసాల విభాగంలో



హర్షిత్, రహత్ రాగశ్రీ, మహానవిత్, వర్షిత్, వైష్ణవి వెండి పతకాలు గెలుచుకున్నారు.కాంస్య పతకాలు శ్రీవర్ధన్, రుత్విక్ పటేల్, మాన్య, మహాన్యశ్రీ, రిషేంద్ర, నీతిషా, రిషివర్ణిక, శ్రీ శాన్వి, నిత్య, వన్షిక, రచన తదితరులు సాధించారు.కయోరుగి విభాగంలో బంగారు పతకాలు గెలుచుకున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు.పతక విజేతలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఋషి విద్యానికేతన్ కరస్పాండెంట్ స్వామి దాస్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ కుమార్ అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. స్థానికంగా క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోందని, కోనరావుపేట విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని క్రీడాభిమానులు పేర్కొన్నారు.

## పొత్తూరులో గోల్డెన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తూరు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోల్డెన్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ కరీంనగర్ వారు ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.వైద్యులు రాజు ఎల్తూరి సమక్షంలో ప్రజలకు గుండె, బీపీ షుగర్ రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారు నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, వార్డు సభ్యులు, హాస్పిటల్ నిర్వాకులు వడియాల సాయి చరణ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**సూర్య తంగళ్లపల్లి**



కాళేశ్వరం 11వ కాల్వ పనులు పూర్తి చేయాలని మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...11వ కాలువ పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.నీళ్లు లేక రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి 11వ కాల్వ పనులు పూర్తి చేసి తంగళ్ళపల్లి మండల రైతులకు నీళ్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకుడు రాగుల రాజిరెడ్డి, రైతులు అంచె శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,కంకణాల రమేష్,ఆసాని లింగారెడ్డి, చిందం నరేష్, కాసుగంటి రాజు, గట్టు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పా ఆలయ అభివృద్ధికి జిఎస్ఆర్ ట్రస్ట్ విరాళం

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంటలోని అయ్య ప్పాస్వామి ఆలయం అభివృద్ధికి జి ఏస్ ఆర్ ట్రస్ట్ చింతలకుంట వాస్త వ్యులు గడ్డం సచ్చిందర్ రెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో ఇల్లంతకుంటలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో ధ్వజస్తంభం ఇత్తడి లోహంతో తయారు చేయబడిన తొడుగు చేయించడానికి వారు రూ.3 లక్షల చెక్కును ఆలయ కమిటీకి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనై జేషన్ సెక్రటరీ గడ్డం జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- ఎమ్మెల్యే సత్యంకు ధన్యవాదాలు తెలిపిన దూస హరిత వేణు**

**సూర్య బోయినపల్లి**

నిరుపేద మధ్య తర గతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఒక కళ ఆ కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వల్ల నా యొక్క కళ నెరవేరిందని ఆదివారం బోయినపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా దూస హరిత వేణు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.గృహ ప్రవేశ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పిట్టల మోహన్, దూస జనార్దన్, మహేందర్ గుంటి జలం దర్, నల్లగొండ శ్రీనివాస్,ఆనంతుల సాయి, గుంటి తిరుపతి పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 2 మార్చి 2026



# వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం

## - ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంట తిరుమల్ జీ

**సూర్య జగిత్యాల అర్బన్**

వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్ నిర్మాణం జరుగుతుందని, ఆ దిశగా ఆర్ఎస్ఎస్ గత వంద సంవత్సరాలుగా నిత్య శాఖ మాధ్యమంగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జగిత్యాల గీతా విద్యాలయం మైదానంలో జగిత్యాల నగర మహా సాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23 శాఖలకు చెందిన సుమారు 500 మంది స్వయం సేవకులు ఒకే చోటకు చేరి నిత్య శాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన గంట తిరుమల్ జి మాట్లాడుతూ వేల




సంవత్సరాలుగా విదేశీయుల పాలనలో తమ అస్తిత్వాన్ని కోల్పోయిన ఈ జాతిని తిరిగి పునర్నిర్మించడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ తనకు తానుగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించదని, కేవలం నిత్య శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణ కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ద్వారా శిక్షణ పొందిన స్వయం సేవకులు వివిధ రంగాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తారని వివరించారు. ఆర్ఎస్ఎస్ కు ప్రతిరోజు ఒక గంట పాటు నిర్వహించే నిత్య శాఖ ప్రాణం వంటిదన్నారు. శాఖలు బలోపేతమైతేనే వివిధ క్షేత్రాలు బలంగా ఉంటాయన్నారు. ఈ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. శక్తివంతమైన భారతదేశం ద్వారానే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని ఆదిశగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల నగర సంఘచాలక్ జిడ్డే పురుషోత్తం, నగర కార్యవాహ రాజేంద్రప్రసాద్, మల్లేశం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ జిల్లా ట్రెజరీ అధికారిణి సోఫియా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణి గా చింతల సోఫియా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఆదర్శ సేవలు అందించారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కొనియాడారు. శనివారం రాత్రి వరకు వి. కే. బి. ఫంక్షన్ హాలు లో కొనసాగిన జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్. సోఫియా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గ ప్రతినిధులు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని మెమంటో, పుష్ప గుచ్చాలు అందించి శాలువాల్తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి లు సోఫియా ఆధ్వర్యంలో ట్రెజరీ సిబ్బంది ముఖ్యం గా పెన్షనర్లకు సేవలు అందించిన ఏ టి వో. మధు కుమార్, ఎస్టీవో గణేష్, అసిస్టెంట్ రవి ల ను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి, నాయకులు గౌరి శెట్టి విశ్వనాథం, పూసా ల అశోక్ రావు, ఎం. డి. యా కూబ్, గంగాధర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## 3డి ఇసుక సైకత స్వామి వారిని దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ ంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి 3డి ఇసుక సైకత స్వామి వారిని ఆదివారం జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేశ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత ను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరుగంటి రాము, ప్రోగ్రాం ఆర్గనైజర్ వేముల ఉమారాణి, రామ దేవి, అనురాధ, లక్ష్మీ నారాయణ మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అర్ధకోట రాజగోపాల్ రావ్ పాలకవర్గం సభ్యులు ఆదివారం గ్రామం లోని బతుకమ్మ వాగు వద్ద చెత్త ను తొలగించి శ్రమ దానం చేశారు. బతుకమ్మ వాగు గ్రామం నడి బొడ్డున ఉండటం చుట్టు పక్కన గల ప్రజలు చెత్త వేయడం తో ఈ రోజు శ్రమదానం కార్య క్రమం నిర్వహించినట్లు పాల కవర్గం తెలియ జేసినారు. ఇట్టి ప్రదేశం లో చెత్త వేయద్దని పలు సార్లు అవగాహణ కల్పించినా డప్పు చాటింపు చేసిన మార్పు రానందున తామే శ్రమదానం నిర్వహించామని సర్పంచ్ అర్ధకోట రాజగోపాల్ రావు అన్నారు. స్వచ్ఛ తుంగూర్ కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింద న్నారు. ప్రజలు రోడ్లపై, మురుగు కాలువల్లో చెత్త వేయద్దని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు బండారి తిరుపతి, ఇంద్రాల తిరుపతి, దోసరాపు శ్రీనివాస్, ఉయ్యాలా రాజశేఖర్, మద్రిపెల్లి లాస్య శ్రీనివాస్, మామిడిపెల్లి అనూష రవిచంద్ర, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ వీరశైవ సమాజం నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల వీర శైవ సమాజం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కంది కైలాసం, ప్రధాన కార్యదర్శిగా హద్దు నూరి నాగేంద్రం, గౌరవ అధ్యక్షులుగా ములస్తం శివకుమార్, ఉపాధ్యక్షులుగా సూరం వీరయ్య, గుంటిమఠం నిరంజన్, కోశాధికారిగా సిద్ధాంతి శ్రీనివాస, సంయుక్త కార్యదర్శులుగా పూడే అవంతిక, అంగడి మఠం చరణ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గంటే మహేష్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా సంఘని సుభాష్, పత్తి రాజన్న, భూలక్ష్మి, సూరం విజయ్ ఎన్నికయ్యారు.కాగా ఎన్నికలు నేరెళ్ల వెంకట్ నిర్వహించారు .వీర శైవ సమాజం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానస ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఘన వీడ్కోలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాలలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన విదాయ్ సమారోహ్ 2026 కార్యక్రమం ఆదివారం ధరూర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనంద్ రావు, యాళ్ల అమరనాథ్ రెడ్డి, ప్రసాద్ రావు, మోటివేషనల్ స్పీకర్ సత్యం,సబ్జెక్ట్ నిపుణులు వేణు గోపాల్, శరత్, హరి కిరణ్ అశోక్ ,తిరుపతి ,రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ రజిత రావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరి చరణ్ రావు,మౌనిక రావు,సుమన్ రావు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు తమ లక్ష్య సాధనలో క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఆత్మవిశ్వాసం ముఖ్యమని సూచిచారు. ఎస్ఎస్సి పరీక్షలు జీవితంలో ఒక మైలురాయి మాత్రమేనని, ఇది ఉన్నత శిఖరాలకు నాంది కావాలని ఆకాంక్షి ంచారు. ప్రిన్సిపల్ రజితా రావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమలోని ప్రతిభను గుర్తించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకా ంక్షించారు. డైరెక్టర్లు విద్యార్థుల కు భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టతతో ముందుకు సాగాలని మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల జ్ఞాపకాలను స్మరించు కుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీర్వదించారు. ఆనందం, ఉత్సాహం భావోద్వేగాల మధ్య జరిగిన ఈ వేడుక విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది అని పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తంచేశారు

## సకల రోగ నివారణకు మందు పంపిణీ వినియోగించుకోగలరు

**సూర్య కోరుట్ల రూరల్**

కాముడు పౌర్ణమి సందర్భంగా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో గత 50 సంవత్సరాలుగా సర్వరోగ నివారణకు ప్రత్యేక మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుచున్నది. సుమారు 15000 వేల మంది చేరుకొని మందును స్వీకరిస్తారు .ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి మండలాల జిల్లాల నుండి వచ్చి మందు తీసుకుంటారు కావున ప్రజలు విచ్చేసి ఇ యొక్క మందు స్వీకరించాలని గ్రామ పక్షాన తెలియజేశారు. 3,3,2026న, ఆరుగంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (TUWJ) -- H143 ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగాచొక్కాల మహిపాల్, గౌరవ అధ్యక్షులుగా పైడిపెల్లి సతీష్ రావు, ఉపాధ్యక్షులుగా కొండూరి సురేష్, చెన్న దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా దీకొండ చంద్రశేఖర్, కోశాధికారిగా బోగ సూర్య తేజ ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు జిల్లా జనరల్ సెక్రటరీ అడ్లగట్ట గంగాధర్ నేతృత్వంలో జరిగాయి. ఎన్నికైన సభ్యులను యూనియన్ సభ్యులు అభినందించారు.

## రేపు దుబ్బ రాజన్న ఆలయం మూసివేత

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయాన్ని చంద్ర గ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అనూష పేర్కొన్నారు.మంగళ వారం ఉదయం చంద్రగ్రహణం సందర్భంగా తత్పూర్వం దేవాలయ శుద్ధి చేసి,అనంతరం ఉదయం 6 గంటలకు ప్రాతః కాల పూజ చేసి స్వామి వారికి నివేదన సమర్పించి ద్వారబంధనం చేయనున్నట్లు తెలిపారు.మరుసటి రోజు బుధవారం ఉదయం యధావిధిగా దేవాలయం తెరిచి సంప్రోక్షణ చేసి భక్తులకు సేవలు యధావిధిగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

# తక్కువ ఫీజుతో నిరుద్యోగ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాల కోసం చదువుతున్న అభ్యర్థులకు మంచి శిక్షణ ఇచ్చే టీచర్ తోడయితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభ మవుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు. జిల్లాకేంద్రంలో రాజయ్య ఎడ్యుకేషనల్ సోసైటీ ఫర్ ఎగ్జామినేషన్ ట్రేనింగ్ సెంటరును బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఫిట్ అండ్ ఫ్యూచర్ ద్వారా ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లను ఏకంచేసి, విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించేలా మార్గ నిర్దేశం ఆర్ఈఎస్ఈటి తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని లక్ష్యాలను చేరు కోవాలని సూచించారు. తమ సంస్థలో అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు డైరెక్టర్ వొల్లాల ప్రీతిఉదయ్ తెలిపారు. దాతలు ముందుకు వస్తే ఉచిత శిక్షణ ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. అంతకు ముందు జిల్లా



వాలీబాల్ అసోసియేష్ అధ్యక్షులు రాజయ్యను సన్మానించా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెలుగూరి కమల్, ఫణీంద్రభూపతి, అనూష, సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి, ఆర్ ఎఫ్సీఎల్ హెచ్ఆర్ సోమనాథ్, పెటా అధ్యక్షుడు సురేందర్, ఫిట్ అండ్ ఫ్యూచర్ అధ్యక్షుడు మచ్చా రాహుల్, ఉపాధ్యక్షుడు కల్వల చరణ్, రక్షణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుజిత, ది లైబ్రరీ కంపెనీ అధినేత శరత్ చంద్ర, డేటా సైన్స్ పూర్వవిద్యార్థి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడితో లాభాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రసాయనాల వినియోగం వలన భూమి సారాన్ని కోల్పోయి భవిశ్యత్తులో పంటల పెంపకానికి ఉపయోగకపడక పోవచ్చునని భారత మాజీ సైనికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆది వారం రాఘవపూరులోని రెడ్డి ఫంక్షల్ హాల్లో సేంద్రియ వ్యవసాయంపై రిటైర్డ్ ఆర్మీ, బ్రాహ్మ ణపల్లి సర్పంచ్ మేకల రోజారాణి-విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ సోసైటీ పవన్ అండ్ ఆగ్రొ ప్రాసెసింగ్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ శివాజీలాల్ డోలే, డైరెక్టర్ ఎల్లప్ప, పున్నప్ప మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడితో కూడిన లాభాలను రైతులు



పొందవచ్చునన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా అద్భుత ఫలితాలను రాబడుతున్నారని వివరించారు. కల్తీలేని పోషకాలతో కూడిన పంటలను పండించే విధంగా చూడటమే తమ ఉద్దేశ్యమన్నారు. దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ సోసైటీ పవన్ అండ్ ఆగ్రొ ప్రాసెసింగ్ లిమిటెడ్ ద్వారా మాజీ సైనికులు, రైతులు ఒక వేధిక మీదకు వచ్చి కార్యక్రమాలు చేపడుతున్నట్లు విజయ్ తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ సంస్థలో సభ్యత్వం పొందాలని కోరారు. రైతుల పిల్లలకు వ్యవసాయ రంగంలో మెలుకువలు నేర్పించి సేంద్రియ విధానంపై పట్టు సాధించేలా చేస్తామని పేర్కొన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ ఆర్మీలు మంథని రమేష్, వెలిశెట్టి సంతోష్ కుమార్, అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతు, దేవునిపల్లి సర్పంచ్ బొక్కల సంతు, పలు గ్రామాల సర్పంచులు, రైతులు, మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ త్రయోదశి నుంచి చతుర్థి వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఉద యం స్వామి వారి మూలవిరాట్టుకు పంచో పచార పూజలు, సహిత అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ స్థాపన, మంట పారాధన, ప్రధాన కలశ స్థాపన, ధ్వజారోహణం నిర్వహించారు. అనం తరం ఎదురు కొల్లు ఉత్సవం నిర్వహించి, పుష్కరాంశ శుభముహూర్తంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు రుద్రభట్ల జయంత్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ఘనంగా



నిర్వహించారు. ఈ కళ్యాణోత్స వానికి భారీ ఎత్తున భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్ర సాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సక్ర మంగా జరిగాయి. గోదావరిఖని తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోడి కొప్పుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సదానందం, చింతల రాజిరెడ్డి, జనగామ హేమలత, రేకుంట్ల రవి, నరెడ్ల శ్రీనివాసరావు, మాటూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లి జిల్లాలో శ్రీ సత్య సాయి అఖండ ప్రేమ జ్యోతి యాత్ర

**- సాయంత్రం కల్వచర్లలో మంగళ హారతులతో ఘన స్వాగతానికి ఏర్పాట్లు**

**- కలవచర్ల సత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్ని సమితీల మధ్య సోదర భావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, లోక కళ్యాణార్థం, గ్రామశుద్ధికై శ్రీ సత్యసాయి అఖండ ప్రేమ జ్యోతి యాత్ర పేరుతో పుట్టపర్తిలో మొదలైన సత్యసాయి దివ్య జ్యోతి సోమవారం సాయంత్రం పెద్దపల్లికి రానున్నట్లు కలవచర్ల సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ప్రయాణించే ప్రాంతమంతా పవిత్రమైన ప్రకంపనలతో శాంతిని చేకూర్చే సంకల్పంతో కరీంనగర్ నుండి బయలుదేరి మొగ్ధంపూర్ దగ్గర సాయంత్రం సుల్తానాబాద్ మీదుగా 5 గంటలకు కల్వచర్లకు చేరుకుంటున్నట్లు తెలిపారు. ప్రశాంతి నిలయం నుంచి వస్తున్న ఈ అఖండ ప్రేమ జ్యోతిని అందరి హృదయాలలో నింపుకొని అశాంతి నుంచి శాంతిని చేకూ ర్చేలా, అందరి హృదయాలను స్వామి ప్రేమతో నింపే ఒక మహత్తర అవకాశంతో, భక్తితో జ్యోతి దర్శనం మనసులోని అశాంతిని తొలగి



స్తుందని, భక్తుల మధ్య ఐక్య తను పెంచేలా ఈ దివ్య జ్యోతికి మంగళ హారతులతో స్వాగతం పలికి, భక్తితో పునీతులవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని, స్వామి వారి అనుగ్రహ ఆశీస్సులు పొందాలని అందరిని కోరారు. కలవచర్ల నుండి 8వ కాలనీ సమితి, గోదావరిఖని సమితి, ఎన్టీపీసీ మేడిపల్లి భజన మండలి, బసంత్ నగర్ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి పెద్దపల్లి సమితికి చేరుకొని ఆ రాత్రి ప్రేమ జ్యోతి పెద్దపల్లి సమితిలోనే ఉండి మరుసటి రోజు జగిత్యాల జిల్లాకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.

## 3న ఆదివరహ స్వామి దేవాలయం మూసివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్లోని శ్రీ ఆదివరహ స్వామి దేవాలయం ఈ నెల 3వ తేదీ మంగళవారం మూసి వేయబడునని కార్య నిర్వాహణ అధికారి కోసన కాంత రెడ్డి తెలిపారు. ఉదయం 8:30 గంటలకు చంద్రగ్రహణం ఉన్నందున దేవాలయం మూసివే యబడునని, పునఃదర్శనం 4వ తేదీ గురువారం గుడి తెరువబడునని ఆయన తెలిపారు. భక్తులు గమనించగలరని ఆయన కోరారు.

## సర్పంచ్‌కు పూరి జగన్నాథ్ ఫోటో బహుకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుకు ఆదివారం గ్రామానికి చెందిన కట్టేకోల్ల వాసు-సాత్వికలు పూరి జగన్నాథ్‌ని చిత్రపటం బహుకరించారు. వీరు ఇరువురు ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ ప్రాజెక్టు ప్రాంతంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుండి పూరి జగన్నాథ్‌ని చిత్రపటంతో పాటు దేవుని ప్రసాదం తెచ్చి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నికైనందుకు శాలువాతో సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కట్టెకొల్ల సాయి కిరణ్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో ముగిసిన బీ-జోన్ లీగ్ పోటీలు

**- నేడే సెమీస్ అండ్ ఫైనల్ పోటీలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీ యూ ఇంజనీరిం గ్ కాలేజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వ హిస్తున్న లీగ్ పోటీలు ముగిశాయి. ఆదివారం కొండగట్టు జేఎన్టీయూ కరీం నగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ తో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో కొండగట్టు జేఎన్టీయూ జట్టు కరీంనగర్ జ్యోతిష్మతి జట్టుపై 144 పరువుల భారీ స్కోర్‌తో గెలిచింది. మొదట కొండ గట్టు జేఎన్టీయూ జట్టు 226 పరుగులు చేయగా కరీంనగర్ జ్యోతిష్మతి జట్టు కేవలం 82 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్‌లు తీసిన అఖిల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కరీంనగర్ కు చెందిన చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ జట్టు రాకపోవడంతో కొండగట్టు జేఎన్టీయూ జ్యోతిష్మతి జట్లకు వాఖోవర్ దక్కింది. ఆడిన రెండు మ్యాచ్ లలో గెలిచిన కొండగట్టు జయంతి జట్టు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోమవారం సెమీఫైనల్స్ అండ్ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని మంథని జేఎన్టీయూ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి తెలిపారు.

## రేండ్ల జన్మదినం...నిరుపేదలకు అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి జన్మదిన సందర్భంగా మెతుకు మహేందర్ ఆధ్వ ర్యంలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన తమిళనాడు రాష్ట్రం లోని అరుణాచలంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రత్యేకంగా రూపుదిద్దుకుంటున్న గ్రూప్ ట్రైనింగ్ సెంటర్

## - వేలాది మంది ఉద్యోగులకు రక్షణపై అవగాహన - ప్రత్యేక మైన గ్యాలరీ నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని ప్రత్యేకంగా గ్రూప్ ట్రైనింగ్ సెంటర్ (జి.టి.సి) రూపుదిద్దుకుంటుంది. సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్, అండర్ గ్రౌండ్ లలో పని చేసే కార్మికులకు, సూపర్వైజర్లకు, ప్రత్యేక శిక్షణ కొరకు, రక్షణ, పని స్థలాలపై అవగాహన కొరకు ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (వి.టి.సి) లు ఏర్పాటు చేశారు. 2014 లో దేశంలోనే అతిపెద్ద గనిగా పేరొందిన 'అడ్రియాల గని' ఉద్యోగుల కోసం సెంటినరీ కాలనీలో విటిసి ఏర్పాటు చేశారు. కాగా 2023 లో డైరెక్టర్ మైన్ సేఫ్టీ అధికారుల ఆదేశాలతో ఆర్జీ-3, అడ్రియాల డివిజన్‌లను కలిపి అడ్రియాల డివిజన్ కింద జి.టి.సి సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఓసీపీ-1, 2 అడ్రియాల గని కార్మికులతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. 120







క్యాటగిరీలకు చెందిన కార్మికులకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. క్లాసులు, ఆన్ ద జాబ్, బ్యాక్ ఫీడింగ్ కలుపుకొని ఓసీపీల కార్మికులకు 18 రోజులు, సర్ఫేస్ కార్మికులకు 12 రోజులు, అండర్ గ్రౌండ్ కార్మికులకు 48 రోజులు, టెక్నికల్ ఉద్యోగులకు స్పెషల్ ట్రైనింగ్ ఇస్తారు. 2023 వ సంవత్సరంలో 3 వేల మందికి , 2024 లో 5,500 మందికి, 2025 లో 4,000 మంది జి.టి.సి లో శిక్షణ ఇచ్చామని అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ఎస్.ఓ.టు.జీ.ఎం బండి సత్యనారాయణ , జి.టి.సి మేనేజర్ డి.సుజిత్ తెలిపారు. ప్రభావిత గ్రామాల్లో నిరుద్యోగులకు 2025 లో 950 మందికి ఉచిత వి.టి.సి శిక్షణ ఇచ్చారు. ఇక ప్రస్తుతం జి.టి.సి ప్రాంగణంలో ప్రత్యేక శ్రద్ధతో మొక్కలు నాటారు. రక్షణ సూత్రాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. కార్మికులకు అవగాహన కొరకు అండర్ గ్రౌండ్ మైనింగ్ గ్యాలరీని నిర్మిస్తున్నారు. శిక్షణకు వచ్చే వారికి యంత్రాలపై, సపోర్ట్ లపై, బెల్ట్ కన్వేర్‌లపై, హలేజ్ డ్రైవ్ పై అవగాహన కొరకు వీటిని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా సి.ఎస్. ఆర్ నిధులతో స్కిల్ డెవలప్మెంట్ పథకం కింద సోలార్‌లో 30 మందికి, డీ.టీ.పీ లో 25 మందికి శిక్షణ ఇచ్చారు. ప్రతిరోజు శిక్షణకు ముందు ఒక గంట యోగ శిక్షణ ఇస్తున్నారు.

**- శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావు**

సెంటినరీ కాలనీలో గ్రూప్ ట్రైనింగ్ సెంటర్ (జి.టి.సి) ను కార్మికుల శిక్షణ కొరకు ఏర్పాటు చేశాం. రక్షణ చర్యలు, పని స్థలాలపై, యంత్రాలపై అవగాహన చేసుకోవాలి. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి. భద్రత, రక్షణకు యాజమాన్యం భారీగా ప్రాధాన్యత ఇస్తుంది. ఇక్కడ ప్రత్యేకంగా అండర్ గ్రౌండ్ మోడల్ గ్యాలరీ నిర్మిస్తున్నాం. మరింత అవగాహన పెరుగుతుంది.



# భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడు

## - జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు

**సూర్య జగిత్యాల 01**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జగిత్యాల అధ్యక్షులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ అరచేతితో సూర్యుణ్ణి ఆపలేరు అన్నట్టే అంబేద్కర్ వాదాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. అంబేద్కర్‌కి భారతరత్న ఆలస్యం కావడానికి ఎన్ని కుట్రలు చేసినా వారి త్యాగాల్ని ప్రజలు మర్చిపోనందున ప్రభుత్వం తప్పక భారతరత్న ప్రకటించిందని గుర్తు చేశారు. అంబేద్కర్ రచనలు దృక్పథాలు ఆదర్శాలపై బహుజనులలో చాలా అవగాహన పెరిగి ప్రతి కార్యక్రమంలో స్మరించుకోకుండా నిర్వహించలేని స్థితి రావడం నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో అన్నదాన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. జగిత్యాల నడి ఒడ్డున అంబేద్కర్



విగ్రహం కోసం తాము ఎంతో కష్టపడ్డామని గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం ఏడాది కాలంగా స్వచ్ఛందంగా నిర్విరామంగా నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా హాజరవుతున్న అంబేద్కర్ వాదులకి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుద్ద భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవలు త్యాగాలపై విస్తృతంగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ నల్ల శామ్ తెలిపారు. అంబేద్కర్ వాదని బలంగా నమ్ముకున్న వారికి ఏనాడు అపజయం కలగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగసులు వ్యాపారస్తులు బహుజనులందరూ అంబేద్కర్ నామ తప్పకుండా పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు, మేనేని రవీందర్ రావు, మద్దెల నారాయణ, నకుమల్ల లక్ష్మీనారాయణ,కొలిపాక కరుణాకర్, రాగిళ్ల సత్యనారాయణ,బొల్లంపల్లి సంపత్ కుమార్, కంటె అంజయ్య, రుద్ర మనోహర్, దుర్గం మోహన్, బొట్ల విజయ్ రతన్, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, సంకె మహేష్, దుమాల గంగాధర్, సుంకరిపల్లి అశోక్, దాసరి లచ్చయ్య, పూర్ణారావు,చెనల్ల కిరణ్, చెనల్ల నితిన్, నల్ల సురేష్,కంచి సురేష్,బోనగిరి దేవయ్య, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వార్డు అభివృద్దే ప్రథమ కర్తవ్యం

## - కౌన్సిలర్ ఏనుగు జ్యోతి-తిరుపతి రెడ్డి - రజక, గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సూర్య, వేములవాడ**

శాత్రాజుపల్లి 2వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ కర్తవ్యమని నూతన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి-తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. వేములవాడ మున్సిపాలిటీలో నూతనంగా విలీనమైన శాత్రాజుపల్లి గ్రామం 2వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఆమెను స్థానిక గౌడ రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఆమెను శాలువాలు, పూలమాలలతో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏనుగు జ్యోతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు, వెన్నంటి నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో మౌలిక వసతుల కొరతను అధిగమించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం.వార్డు అంతటా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం.ప్రజలకు వేధిస్తున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం



వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ నిధులతో వార్డు రూపురేఖలను మారుస్తానని ఆమె ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమె నేత్రాలు సజీవం.. ఇద్దరికి వెలుగులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జక్కం మారుతి సతీమణి ప్రేమలత (68) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. తీవ్ర వ్యక్తిగత విషాదంలోనూ సమాజహితం కోసం మారుతి ఆమె నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేమలత నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు అందజేశారు. సేకరించిన కార్నియాలను హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రసాదించబడనుంది.వ్యక్తిగత దుఃఖాన్ని అధిగమించి సమాజానికి మేలు చేసిన మారుతి కుటుంబాన్ని స్థానిక జర్నలిస్టులు, సామాజిక సంస్థల ప్రతినిధులు అభినందించారు. ప్రేమలత భౌతికంగా దూరమైనప్పటికీ, ఆమె నేత్రాలు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపనున్నాయి.

# నిరుపేదలకు అండగా...

**సూర్య, గొల్లపల్లి**



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిరుపేదలకు అండగా ఉంటున్నాయని గ్రామ సర్పంచ్ కొలకాని జలంధర్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగదేవిపల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గంగాదేవిపల్లె గ్రామంలో కొలకాని మంగ w%O లచ్చయ్య లకి ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లె ఉపసర్పంచ్ మని సాయి, వార్డు మెంబర్ బోయపోతు రాజేష్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

## - సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయం లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక కమిషన్ ఉంటేనే సీనియర్ సిటిజెన్ల హక్కులు పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టంలో కేంద్రం 2019లో చేసిన ప్రయోజనకర సవరణల బిల్లును 7ఏళ్ళు గడిచినా పార్లమెంట్‌లో పెట్టి అమోదింపజేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావ్, కార్యనిర్వాహక కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ, ఎం.డి.యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్‌పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బాల సంకుల రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, కార్యదర్శి దుబ్బేశమ్ పాల్గొన్నారు.

# కుమ్మరి ప్రజా ప్రతినిధులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల జరిగిన వివిధ ఎన్నికల్లో విజయం సాధించిన కుమ్మరి కులస్తుల ప్రజా ప్రతినిధులకు కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్‌లో సన్మానం జరిగింది. హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎంపికైన నాంపల్లి శ్రీనివాస్, సింగాపూర్ గ్రామ వార్డ్ సభ్యుడు ఇజ్జిగిరి శ్రీనివాస్ లను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలో కుమ్మర్ల భవనం నిర్మాణం, మౌళిక వసతుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హుజురా బాద్ పట్టణంలోని అంగడి సెంటర్ ప్రాంతంలో కుమ్మర్లు తమ కుండలు, మట్టి వస్తువులు అమ్ముకునేలా ప్రత్యేక స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఇజ్జిగిరి బిక్షపతి, సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులతో కౌన్సిలర్ దంపతుల ఆత్మీయ సమ్మేళనం

## - కార్మికులతో సహపంక్తి భోజనం... కానుకలు

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హుజురా బాద్ 26 వార్డులో కౌన్సిలర్‌గా వరుసగా నాలు గోసారి విజయం సాధించిన కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి ఆదివారం పారిశుద్ధ్య కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో సహ పంక్తి భోజనం చేయడమే కాక మహిళ కార్మికు లకు కానుకలు అందించారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో వరుసగా నాలుగోసారి విజయం సాధించిన కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నరసిం హా రెడ్డిలు మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి వారి కష్టసుఖాలను, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తన వార్డుకు సేవలందిస్తున్న కార్మికుల క్షేమ సమాచారాన్ని కౌన్సిలర్ లావణ్య - నరసింహా రెడ్డిలు అడగడంతో వారు ఆనందానికి లోన య్యారు. అంతేకాక వారితో కలిసి భోజనం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మాకు వారిచ్చే కానుకల కన్నా వారు ఆత్మీయంగా మాట్లాడడమే మమ్మల్ని చాలా సంతోషపరిచిందని అన్నారు. ఎన్నో చోట్ల పని చేస్తాం కానీ మా బాగోగులు గురించి ఆలోచించడం, పట్టించు కోవడం, మాట్లాడడం చాలా మంది చేయరని, మా బాగోగులు అడిగి తెలుసుకున్నం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య - నరసింహా రెడ్డి మాట్లా డుతూ... మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు పోషిస్తున్న పాత్ర మరువలేదని అన్నారు. పారిశు ద్ధ్య కార్మికుల వల్లనే హుజురాబాద్ రోడ్లు సుందరంగా కనిపిస్తున్నాయని ప్రశంసించారు. ప్రజలు లేవకముందు నుండే వారి దినచర్య ప్రారంభమవుతుందని అన్నారు. వీధుల్లో, డ్రైనేజీల్లో నుండి చెత్తను తొలగించేందుకు వారు చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. గత 20 సంవత్సరాలుగా వార్డులో ఎంతో సహకరిస్తు న్నారని, వారి రుణం తీర్చుకోలేనిదని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# బిందువుగా మొదలై సింధువుగా మారినట్లు ఆర్ఎస్ఎస్ ప్రస్థానం

## - ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి

**సూర్య, తిమ్మాపూర్**



బిందువుగా మొదలై సింధువుగా మారినట్లు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రస్థానం కొన సాగించి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి తెలిపారు. ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ తిమ్మా పూర్ ఖండ శాఖల సాంఘిక్ కార్యక్రమం నుస్తు లాపూర్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయ త భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హేడ్గేవార్ కొందరు యువకులతో కలిసి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ ను ప్రారంభించారన్నారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం ""డాక్టర్ జీ"గా ప్రసిద్ధి పొందిన హెడ్గే వార్ ఎంచుకున్న ఆశయమన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశ హితం కోసమే పనిచేసిందన్నారు. స్వాతంత్రానం తరం ఆర్ఎస్ఎస్ మూడు సార్లు నిషేధానికి గురైందని, మహాత్మా గాంధీ హత్య అనంతరం, ఎమర్జెన్సీ కాలంలో, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం నిషేధానికి గురైన సంస్థ శక్తి మంతమైందే తప్ప వెనుకంజ వేయలేదన్నారు. లక్షల శాఖలు నిర్వహిస్తూ తన భావజాలాన్ని దేశంలో మారుమూల ప్రాంతాల వరకు వ్యాపింప చేసుకుంటూ ముందు కొనసాగుతుం దని తెలిపారు. కార్యక్రమానికి ముందు తిమ్మా పూర్ ఖండ, ఉపఖండ స్వయం సేవకులు సాంఘిక్ కార్యక్రమంలో పాల్గొని వ్యాయామం, క్రీడలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సమర సాత సహ కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, ఖండ కార్యవాహ, ఆవుల కుమార్ జి, ధరిపెల్లి నర సింగరావు, కోయడ రవిచంద్ర, గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్‌లతో పాటు తిమ్మాపూర్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎస్ఎస్‌సి 2000-2001 బ్యాచ్ వారు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్య బోధన చేసిన గురువులను శాలువతో విద్యార్థు లు ఘనంగా సన్మానించారు. అనంతరం బ్యాచ్ కు చెందిన అకాల మరణం చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాల ద్వారా తమలో నూతన ఉత్సాహం వస్తుందని అన్నారు. అప్పటివలె చదువులు ఇప్పుడు లేవని పిల్లలు సెల్ ఫోన్ మైకంలో పడి తమ చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ విధంగా కాకుండా మా విద్యార్థుల పిల్లలను పోటీ పరీక్షలకు అనుగుణంగా క్రమశిక్షణతో పెంచి వారి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఎస్ఎస్సి 2000-2001 బ్యాచ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న సందర్భంలో ఎంతో క్రమశిక్షణతో ఉత్తమమైన విద్యను అధ్యాపకులు అందించడం ద్వారానే ఈరోజు వివిధ స్థాయిలలో తాామున్నా మని దీనికి కారణం మా గురువులే అని ఆనందం వ్యక్తం చేశారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న అనంతరం ఈరోజు ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుంది

## - పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వాణి- శ్రీనివాస్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

బాల బాలికలకు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టౌన్ హల్ లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో ఛాంపియన్ షిప్ - 2026 పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చదువుతోపాటు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ తైక్వాండో ద్వారా మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయన్నారు. అనంతరం గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు నాలుగు జిల్లాల నుండి సుమారు 380 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో చైర్మన్ మంచాల కృష్ణ, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గందె కుమార్, జిల్లా అధ్యక్షులు గంగారం, తెలంగాణ టెక్నికల్ డైరెక్టర్ వెంకట స్వామి, నాలుగు జిల్లాల కార్యదర్శి సంతోష్, శ్రీనివాస్,సతీష్, రాజేందర్, ఆఫీసియల్ రెఫ్రిస్ రాజు, నాగమణి, ధరణిధర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వెటర్నరీ డాక్టర్ల స్పోర్ట్స్ మీట్‌లో జేఏసీ నాయకులు

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత కరీంనగర్ జిల్లా వెటర్నరీ డాక్టర్ల స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కరీంనగర్ ఉద్యోగ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్, టీజీవో ప్రెసిడెంట్ మడిపల్లి కాళిచరణ్, టీఎన్జీవో సెక్రటరీ లక్ష్మణ్ రావు హాజరయ్యారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ కమలాకర్, కోశాధికారి విజయ్ భార్గవ, వైస్ ప్రెసిడెంట్లు అజయ్, అశోక్‌లు జిల్లా వెటర్నరీ అధికారి డా. లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్‌తో పాటు జేఏసీ నాయకులను సత్కరించారు. టీజీవో కార్యదర్శి డా.అరవింద్ రెడ్డి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి లేకుండానే విద్యా కమిషన్?

## - బిఆర్ఎస్వీ ఆగ్రహం

**సూర్య, కరీంనగర్**



తెలంగాణలో రెండేళ్లుగా విద్యాశాఖ మంత్రి నియామకం లేకుండానే విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడట మేనని బిఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ విమర్శించారు. కమిషన్‌లో అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సబ్జెక్ట్ నిపుణులు లేరని ఆయన ఆరోపించారు. కమిషన్ సిఫారసుల్లో లోపా లు ఉన్నాయని, విద్యార్థులు-తల్లిదండ్రుల అభిప్రాయాలు బహిర్గతం చేయా లని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు మద్దతుగా మారే నిర్ణయా లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబిసి కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు కరీంనగర్ అల్గాపూర్ లోని శ్రద్ధ ఇన్ బాంకెట్ హాల్‌లో ఘనంగా జరిగాయి. చిన్నా రుల ఆటపాటలతో, సాంస్కృతిక ప్రదర్శనలు,కరాటే ప్రదర్శనలు, స్కిట్‌లు, ఫ్యాన్సీ డ్రెస్ వాకింగ్ వినోదాత్మక ప్రదర్శనలతో సహా వివిధ రకాల రంగు రంగుల కళ సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు చిన్న జీయర్ స్వామి శిష్యులతో, విశిష్ట అతిథుల సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ లుపడిశెట్టి వసంతలక్ష్మి బూమయ్య,మాసం గణేష్, వెల్గి సర్పంచ్ పెంచాల కిషన్ రావు (మానకొండూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు), డాక్టర్లు మనీష్, ఎజ్జగిరి శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, సదాచారి (ఎండి, సుమన్ టీవీ కరీంనగర్), సామాజిక కార్యకర్త రాము దంపేటి ప్రత్యేక విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కరస్పాండెంట్ మనోజ్ కుమార్ వేడుకలో అతిథులందరినీ ఘనంగా సన్మానించి జ్ఞాపకాల ను అందజేశారు.

# ఘనంగా ఐఏఎస్ నరహరి జన్మదిన వేడుకలు

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా రేకుర్తి లోని అందుల పాఠశాలలో మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రె టరీ ఐఏఎస్ అధికారి నరహరి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్, పాఠశాల ప్రిన్సిపల్, స్థానిక కార్పొరేటర్, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్‌ను కలిసిన దొంత రమేష్

**సూర్య, హుజురాబాద్**



ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్‌ను ఆదివారం ప్రజా భవన్‌లో టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ కలిశారు. ఈ సందర్భంగా నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై రమేష్ ఆయనకు వివరించారు. ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేస్తూ విజయం సాధించా మన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో అదే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన నిషేధాజ్ఞలు

## - బహిరంగ మద్యం సేవనానికి అడ్డుకట్ట - డీజే, డ్రోన్లపై నియంత్రణ, సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:** ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను మరో నెల పాటు కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ ఆదేశాలు మార్చి 1 నుండి ఏప్రిల్ 1, 2026 వరకు అమల్లో ఉంటాయని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మహిళలు, సాధారణ పౌరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలీ ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్లపై కఠిన చర్యలు శబ్ద కాలుష్యం నివారణ కోసం భారీ శబ్దంతో డీజే సౌండ్స్ వినియోగంపై ఉన్న నిషేధాన్ని కూడా పొడిగించినట్లు కమిషనర్ తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులపై ప్రభావం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమాల కోసం మైక్ సెట్ వినియోగించాలంటే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనుమతి లేని డ్రోన్ల వినియోగంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 2016తో పాటు సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫసలీ, పోలీస్ యాక్ట్ 1861 నిబంధన లను మార్చి 1 ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 1 ఉదయం 6 గంటల వరకు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కాలంలో కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంద్‌ల పేరిట కార్యాలయాలు, సంస్థలను బలవంతంగా మూసివేయించే ప్రయత్నాలు చేసినా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కోరుతూ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నల్గొండలో భక్తి పారవశ్యం..

## - స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనృసింహా స్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఆదివారం సాయంత్రం పరమ పూజ్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు ఈ క్షేత్రాన్ని సందర్శించడం భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆలయ పునరుద్ధరణలో భాగంగా నూతనంగా నిర్మించిన ఈ అద్భుత ఆలయానికి విచ్చేసిన చిన్న జీయర్ స్వామికి ఆలయ కమిటీ, గ్రామస్తులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా గ్రామస్తులు, దాతలు ధన్నమనేని లావణ్య - సంపత్ కృష్ణా రావు దంపతులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. అనంతరం స్వామివారు నూతన ఆలయంలోని లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకుని, లోకకల్యాణార్థం ప్రత్యేక పూజలు





నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా కలియదిరిగి, నిర్మాణ శైలిని, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనానంతరం గ్రామస్తులందరి సమక్షంలో చిన్న జీయర్ స్వామి వారు ప్రవచనాలు అందించారు. ధర్మ రక్షణ, ఆధ్యాత్మిక జీవనం మరియు ఆలయాల ప్రాముఖ్యతపై ఆయన చెప్పిన మాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులకు తన మంగళాశాసనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, నల్లగొండ, మక్తపల్లె సర్పంచులు జింక మారుతి, గాండ్ల శ్రీనివాస్, ఆలయ ఈవో అనిల్ కుమార్, కమిటీ సభ్యులు గాజుల అంజయ్య, కందుకూరి లక్ష్మీరాజం, గోలి నర్సయ్య, బూతుకూరి శ్రీనివాస్, జింక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మీ నర్సయ్య, గ్రామస్తులు ధన్నమనేని లావణ్య, సంపత్ కృష్ణారావు, గ్రామస్తులు మార్క మొండయ్య, ఊట్కూరి జనార్ధన్ రెడ్డి, మార్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సాహకం

## - కాంగ్రెస్‌ను నిలదీయండి

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గన్నేరువరం మండల పీచుపల్లి, కోహెడ మండల విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులను విడుదల చేసి సర్పంచులకు సర్క్యులర్ కాపీలు అందజేశారు. పంచాయతీ ఎన్నికల సమయంలో బీజేపీ బలపరిచిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైతే రూ.10 లక్షల ప్రోత్సాహకం అందజేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున నిధులు ఇస్తామని ప్రకటించిందని, రాష్ట్రవ్యాప్తంగా 1203 పంచాయతీలు ఏకగ్రీవమైనప్పటికీ ఇప్పటి



వరకు నిధులు విడుదల కాలేదని విమర్శించారు. హామీలిచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం దశలవారీగా భారీగా నిధులు మంజూరు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంచాయతీలకు తగిన సహకారం అందించడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి

## - బ్రాహ్మణపల్లిలో విషాదం

**సూర్య, వీణవంక:** పొలం పనుల కోసం వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందిన ఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ?బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాజుల రాజేష్ (36), తండ్రి పోచయ్య,



శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో తన పొలం పనుల నిమిత్తం ఇంటి నుండి బయలుదేరారు. చీకటి పడినా రాజేష్ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి వెతికారు. ఈ క్రమంలో సమీపంలోని చెరువులో రాజేష్ మృతదేహం కనిపించడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. రాత్రి 9 గంటల సమయంలో స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ?మృతుడికి భార్య రజిత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ?కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేశారు. ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

# పోలీసుపై ట్రాక్టర్‌తో హత్యాయత్నం

## - ఇసుక మాఫియా నిందితుడికి 14 రోజుల రిమాండ్

**సూర్య వీణవంక**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ, అడ్డుకున్న పోలీసుపై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితుడిని వీణవంక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి వెల్లడించారు. గత నెల





ఫిబ్రవరి 25న మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో శివరాత్రి మహేష్ (తండ్రి: రాజయ్య) అనే వ్యక్తి తన ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడు. ఆ సమయంలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ట్రాక్టర్‌ను ఆపి, ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించమని కోరారు. ?అయితే పత్రాలు చూపించకపోగా.. మహేష్ రెచ్చిపోయి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ పైకి ట్రాక్టర్‌ను పోనిచ్చాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ గాయపడగా, మహేష్ అక్కడి నుండి పరారయ్యాడు. ?పరారీలో ఉన్న నిందితుడు మహేష్‌ను చల్లూరులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని హుజురాబాద్ కోర్టులో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ?"చట్టవిరుద్ధంగా ఇసుక రవాణా చేసినా, ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, వారిపై దాడులకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## - మేయర్ కోలగాని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ టౌన్**

హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో " పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం



పర్యవరణాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని గుర్తుతెరగాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిర్మూలించడంలో మేయర్ ముఖ్య పాత్ర పోషించాలని విన్నవించడం జరిగింది అని దానికి సానుకూలంగా స్పందించిన మేయర్ తనవంతు కర్తవ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్‌ని శాల్వ మెమొంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ సంస్థ సభ్యులు డాక్టర్ గుండా శ్రీనివాస్ టి.తిరుపతి ఎం. శేఖర్ , ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా లక్ష్మి నరసింహుడి గిరిప్రదక్షణ

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట శ్రీనాగపెల్లి లక్ష్మి నరసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పౌర్ణమిని పురస్కరించుకుని ప్రధాన అర్చకులు జగన్నాథం విష్ణు వర్ధనా చార్యులు ఆధ్వర్యంలో శ్రీనాగపెల్లి లక్ష్మి నరసింహుడి గిరిప్రదక్షణ ఆదివారం శోభాయమానంగా సాగింది. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పులమాలలతో అలంకరించిన శావ పై ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై శ్రీమన్నారాయణ స్మరణ చేస్తూ భక్తి శ్రద్ధలతో గుట్ట చుట్టూ తిరిగి ప్రదక్షిణ పూర్తి చేశారు. భక్తుల కోలాహలంతో నరసింహస్వామి ఆలయ ప్రాంతం ఆద్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఆలయంలో కొలువైన శ్రీనాగపెల్లి లక్ష్మి నరసింహుడిని దర్శించుకోని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్, తరాల శివకుమార్, పాదం వెంకటేష్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ఆల్గునూరి సతీష్, ఎట్టం నర్సయ్య, అన్నమానేని గజేందర్ రావు, దాసారపు రాంచంద్రర్ రావు, గౌరి లక్ష్మి నారాయణ, బోగే ప్రేమసాగర్, పులి ప్రశాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 49వ కార్పొరేటర్ ను సన్మానించిన ..అమిరిశెట్టి భూమిరెడ్డి..

**సూర్య బోయినపల్లి..**



ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ పట్టణ 49 కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ని కరీంనగర్ వారి నివాసంలో శనివారం కలిశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి , బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్ , బిజెపి మండల అధికార ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక చేస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత ;

**సూర్య కొత్తపల్లి కరీంనగర్ రూరల్ ;**



పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామానికి చెందిన గన్ను రాకేష్ రెడ్డి ఆస్తపురం విజయ్ అనువారు తమ ట్రాక్టర్ల నందు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లను తరలిస్తుండగా బొమ్మకల్ లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తము కోర్టుకు పంపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో కేబుల్ చోరీకి యత్నం...

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఆదివారం తెల్లవారుజామున కేబుల్ చోరీ కి దొంగలు ప్రయత్నించారు. 701 స్పైడర్ భారీ యంత్రం గత కొన్ని నెలలుగా బంద్ ఉంది. ఈ క్రమంలో ఈ ప్రాంతంలో విద్యుత్ లేకుండా ఉన్న ఫ్లెక్సిబుల్ కేబుల్ ను దొంగలు ఎత్తుకెళ్ళుతున్న క్రమంలో అక్కడికి చేరుకున్న ఎస్ అండ్ పిసి సిబ్బంది కేబుల్ రికవరీ చేసినట్లు తెలిసింది. ఒక ప్రైవేట్ గార్డ్ అందించిన సమాచారం మేరకు దొంగలు ఇక్కడికి వచ్చినట్లు సెక్యూరిటీ అధికారులు భావిస్తున్నారు. దీనిపై జీఎం సుంకర మధుసూదన్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది.

## గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణం కోసం వినతి పత్రం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో చాలా సంవత్సరాల నుండి సీసీ రోడ్ నిర్మాణానికి నోచుకోని 12వ వార్డ్. ఈ వార్డ్ లో పురాతన జగన్నాయకుల గుడి నుండి పెద్దమ్మ దేవాలయం వరకు గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోకుండా దుర్భలంగా ఉందని వార్డ్ సభ్యులు మనోహర్ అన్నారు. అలాగే 12వ వార్డులోని చాలా ప్రదేశాలలో సీసీ రోడ్ లేక వర్షాకాలంలో నీరు నిలిచి దోమలతో ప్రజలు అనారోగ్యనికి గురి అవుతున్నారని వెంటనే సీసీ రోడ్లు నిర్మించాలని ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి 12వ వార్డ్ సభ్యులు , ప్రజలు వినతీ పత్రం అందించారు.

## ఈనెల 4న విద్యుత్ సమస్యలపై సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈనెల 4వ తారీఖు బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమిషనర్ విచ్చేస్తున్నారని, సెస్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో శ్రీనివాస్ మాట్లాడు తూ సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా విద్యుత్ నియంత్రణ మండలి కమిషనర్ కు విన్నవించుకోవచ్చని తెలిపారు. ఈనెల 4న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగే సమావేశంలో తమ సమస్యల్ని వివరించాలని కోరారు. ప్రజల సమక్షంలో జరిగే బహిరంగ చర్చలో ప్రతి ఒక్కరు పాల్గొని సెస్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రజలు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చికోటి అనిల్ కుమార్, కోశాధికారి చిప్ప దేవదాస్, సభ్యుడు మేరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన చిందం రాజయ్య ఇటీవల మరణించడంతో, ఆయన భౌతికకాయాన్ని బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శి, రాజయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఆయన ఘన నివాళు లు అర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి, వారిని ఓదార్చారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అమరవీరులకు మరణం లేదని, జగతి ఉన్నంతకాలం సజీవంగా జీవించే ఉంటారని మహాజన సోషలిస్ట్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగ అన్నారు. మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాట్లాడుతూ మాదిగ అమరవీరులరా జాతి త్యాగధనులారా మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువవదనీ, మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడవదు ప్రాణ త్యాగం కంటే మించిన త్యాగం ఈ విశ్వంలో మరొకటి లేదన్నారు. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణను సాధించాం అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మంద కృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్ తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం అని అన్నారు. తేలబండ్ల రవి మాదిగ, సిర్ర నాగేశ్వరరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ, గింజర ప్రభాకర్ మాదిగ, పొన్నాల సురేంద్ర మాదిగ, నడిమింట్ల దామోదర్ మాదిగ, ములుగు మహేష్ మాదిగ, దర్శనాల భారత మాదిగ, పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ, రాజ ఎల్లన్న మాదిగ తదితరులు ఎస్సీ వర్గీకరణ కోసం అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి సి డి వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు నివాళులు ..

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ఏ బి సి డి వర్గీకరణ లో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పారపురామస్వామి గుడిసె. రవి, జాగృతి నాయకులు రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు అలంకార్, నివాస్, శివ, ఉపేంద్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమరవీరులకు కొవ్వొత్తుల నివాళులు

**సూర్య ఎండపల్లి**



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, ఎస్సి వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఆదివారం ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి వివేకానంద చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గజ్జెల రాజేశం, మంతెన శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, లింగంపల్లి జస్వంత్, మంతెన సురేష్, చెన్న సతీష్, మల్లేశం, మంతెన చందు బచ్చల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వేములవాడ**



మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కోనాయిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు నేదూరి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మృతుని కుటుంబాన్ని ఆదివారం పరామర్శిం చారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి సంఘం తరుపున 11వేల రూ.లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రాచర్ల దేవయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో మృతి చెందిన దేవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతి కార్మికుని క్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాగల్ల మల్లేశం, సంఘం సభ్యులు రాగల్ల గంగరాజు, దొంతరవేణి లింబాద్రి, కోరేపు మల్లేశం, నరసయ్య తదితరులు ఉన్నారు.

## కౌన్సిలర్లకు పద్మశాలి సేవా సంస్థాన్ చిరు సత్కారం

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో పద్మశాలి సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు), 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ లను సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పద్మశాలి సేవా సంస్థాన్ అధ్యక్షుడు గెంట్యాల రమేష్ మాట్లాడుతూ కుల బాంధవుల సంక్షేమం కోసం పాటుపడే నాయకులను ప్రోత్సహించడం తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కొప్పుల బాలరాజు, ఉపాధ్యక్షుడు చిందం భగవాన్, క్యాషియర్ వేముల గంగాధర్, ప్రచార కార్యదర్శి చిలుక దేవదాసు పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు, సేవా సంస్థాన్ వ్యవస్థాపకులు, మాజీ అధ్యక్షులు, భవన ఋషి సభ్యులు మరి హెచ్చు పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్లకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవ చేస్తామని సన్మాన గ్రహీతలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులకు శుభవార్త

**- మస్కట్ ద్వారా స్వదేశానికి తిరిగొచ్చేందుకు అవకాశం - రోడ్డు మార్గం ద్వారా మస్కట్ చేరుకుని ఇండియాకు రావొచ్చు**

**- ప్రవాస భారతీయులు అందోళన చెందవద్దన్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అమెరికా ఇజ్రాయిల్- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలైన దుబాయి, ఖతార్, బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా దేశాల్లో నివసిస్తూ ఆందోళన చెందుతున్న ప్రవాస భారతీయులకు శుభవార్త. ఇకపై వారు ఆందోళన చెందనక్కర్లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. వారంతా స్వదేశానికి తిరిగి రావడానికి కేంద్రం చేసిన ప్రయత్నాలు ఫలించాయని పేర్కొన్నారు.గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులు రోడ్డు మార్గం ద్వారా ఒమన్ లోకి ప్రవేశించి అక్కడి నుండి భారత్ కు వచ్చేందుకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు మస్కట్ లోని భారతీయ రాయబార కార్యాలయం ఒక ప్రకటన కూడా విడుదల చేసినట్లు తెలిపారు. ఈ లెక్కన దుబాయి నుండి మస్కట్ ఎయిర్ పోర్టు వరకు రావాలంటే రోడ్డు మార్గాన 450 కి.మీలు ప్రయాణించాలి. అట్లాగే ఇతర గల్ఫ్ దేశాల నుండి మస్కట్ కు రోడ్డు మార్గాన రావాలంటే దాదాపు వెయ్యి కి.మీల వరకు ప్రయాణం చేయాలి. అలా చేరుకున్న వారంతా ఒమన్‌లోకి ప్రవేశించడానికి ముందుగానే విజిట్/టూరిస్ట్ వీసా పొందడం తప్పనిసరి. ప్రయాణికులు "రాయల్ ఒమన్ పోలీస్ వెబ్‌సైట్" ద్వారా అనుమతించిన ట్రావెల్ ఏజెంట్ల ద్వారా ముందుగా ఈ-వీసాకు దరఖాస్తు చేయాలి.



అమెరికా, యూకే, కెనడా, జపాన్ లేదా షెంగెన్ దేశాల చెల్లుబాటు అయ్యే వీసా లేదా నివాస అనుమతి ఉన్న భారత పాస్‌పోర్ట్ దారులకు 'ఆన్-అరైవల్ వీసా' సదుపాయం ఉంది. వారు రిటర్న్ టికెట్, హోటల్ బుకింగ్, ఆరోగ్య బీమా ఉన్నట్లయితే ముందస్తు వీసా లేకుండా గరిష్ఠంగా 14 రోజుల వరకు ఒమన్‌లో ప్రవేశించవచ్చు.గల్ఫ్ సహకార మండలి (+జజ) దేశాలు అయిన బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈలో నివసిస్తూ చెల్లుబాటు అయ్యే రెసిడెంట్ కార్డ్ కలిగిన భారత పౌరులకు కూడా "ఆన్-అరైవల్ వీసా" అందుబాటులో ఉంటుంది.వీసాకు దరఖాస్తు చేసే సమయంలో పాస్‌పోర్ట్ కనీసం 6 నెలలపాటు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి.భారత్ కు తిరిగి రావాలనుకునే గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులంతా ఏదైనా సమాచారం కావాలంటే ఒమన్ లోని భారతీయ రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.

# గాలిపల్లిలో ముగిసిన ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి టోర్నమెంట్.

**- బహుమతులు అందించిన సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి.**

**- కబడ్డీ,వాలీబాల్ ప్రథమ బహుమతులు గట్టు నర్సింగాపూర్, కోరుట్ల లు. - ద్వితీయ స్థానంలో హుజురాబాద్, గంగాధర.**

**సూర్య, ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలో గత మూడు రోజులుగా ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ,వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం తో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్రీడలవల్ల స్నేహాభావం పెరగడంతో పాటు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకే కాకుండా ఆ గ్రామాలకు పేరు వస్తుందన్నారు. గెలుపు ఓటములు సమానంగా సమానంగా స్వీకరించాలన్నారు.

**- విజేతలు గా ఈ గ్రామాలే.**



కబడ్డీలో ప్రథమ స్థానంలో గట్టు నర్సింగాపూర్,ద్వితీయ స్థానంలో హుజురాబాద్, జాయింట్ విజేతలుగా కరీంనగర్, గాలిపల్లి లు, వాలీబాల్ లో ప్రథమ స్థానంలో కోరుట్ల, ద్వితీయ స్థానంలో గంగాధర, మూడవ స్థానంలో పూటుపల్లి, నాల్గవ స్థానంలో గాలిపల్లి లు నిలిచాయి. ప్రథమ బహుమతులు నగదు రూ.15 వేలు, ద్వితీయ కు రూ. 10 వేలు, మూడవ స్థానం కు రూ.7500,నాల్గవ స్థానంకు రూ. 5 వేలతో పాటు కప్ లను, సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఈ తరం యువజన సంఘం అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఈ తరం యువజన సంఘం అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్,ఉపాధ్యక్షులు ఏంద్రపవన్, ప్రధాన కార్యదర్శి పిల్లి వేణు, కార్యదర్శులు వర్కోలు సంతోష్,కుంభం రాజు, కోశాధికారి అర్కుటి ఎల్లయ్య, సంఘ మాజీ అధ్యక్షులు, వార్డు సభ్యులు గోవికారి నరేష్,సీనియర్ క్రీడాకారులు, వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, పిడి లు సాన బాబు, పిఇటి లు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేడుక

**సూర్య, వేములవాడ:**

శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, కళాశాల ప్రాంగణం ఆదివారం ఒక అరుదైన, అద్భుతమైన సన్నివేశానికి వేదికైంది. పాఠశాల పూర్వ విద్యార్థులు దశాబ్దాల తర్వాత ఒకే చోట చేరి జరుపుకున్న అపూర్వ సమ్మేళనం ఆత్మీయతకు అద్దం పట్టింది. ఈ కార్యక్రమంలో సీనియర్లు, జూనియర్లు అనే భేదం లేకుండా అందరూ ఒక్కటయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను చూసి పరవశించిపోయారు. గురువులు సైతం తమ ప్రియ శిష్యులను చూసి ఉబ్బితబ్బిబ్బయ్యారు. వయసును మరిచిపోయి, విద్యార్థి దశలోని చిలిపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అందరూ కలిసి ఆనంద నాట్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తెగుల శ్రీహరిశర్మ, కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డిలు మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు కేవలం పలకరింపులకే పరిమితం కాకుండా, ఒకరికొకరు అండగా



నిలిచేందుకు తోడ్పడతాయని తెలిపారు. మాతృ సంస్థపై ఉన్న మమకారంతో అందరూ కలిసి రావడం ఎంతో గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో తిరుపతి రెడ్డి, చందు, చైతన్య గౌడ్, సతీష్ శర్మ, యుగంధర్, వేణు, భూపతి రెడ్డి, త్యాగరాజు తో పాటు అనేకమంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, తమ జీవిత అనుభవాలను, ఆనందాలను పంచుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన విద్యార్థులతో కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి హై మాక్స్ లైట్స్ సాంక్షన్ చేసిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**

మండలం లోని ఉప్పర్ మల్యాల గ్రామంలోని శ్రీ తుమ్మెదలగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి హై మాక్స్ లైట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సాంక్షన్ చేసినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. రెండు హైమాక్స్ లైట్స్ ను సంక్షన్ చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు వాటిని ప్రారంభిశీచడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు సంసద్ క్రీడా మహోత్సవం

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడలను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ లో ఈనెల 2వ తేది సోమవారం హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో సంసద్ క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో హుజురాబాద్ అసెంబ్లీ స్థాయిలోని యువజన సంఘాలు, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు మాధని నరసింహ రాజు, ఆకుల రాజేందర్, కనుమల గణపతి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, దొంతరవేణ రమేష్ యాదవ్, తిప్పపతి రాజు, కొలిపాక వెంకటేష్, మోటపోతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# కళలకు అద్దం పట్టిన అల్ఫోర్స్ "సారంగ్" వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో "సారంగ్" పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సత్తు మల్లేశం, డా. వి. నరేందర్ రెడ్డి, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, కె. రామకృష్ణ తదితరులు హాజరై సరస్వతి దేవికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని అతిథులు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లిదండ్రులతో కలిసి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభాపాటవ పోటీల్లో మెరిసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోతుల తరిమివేతకు సర్పంచ్ మోయిజ్ వినూత్న ఆలోచన..

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రామడుగు గ్రామ సర్పంచి ఎండి మోయిజ్ ఆధ్వర్యంలో వినూత్న ఆలోచనతో ఓ కార్యక్రమాన్ని చేపట్టారు. కోతులను తరిమి వేసేందుకు గ్రామపంచాయతీ సిబ్బందికి చింపాంజీ వేషధారణతో కూడిన డ్రెస్లను వేసి గ్రామంలోని అన్ని వీధులలో తిరుగుతున్నారు. ఈ వేషధారణ చూసి గ్రామ ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని కోతుల పరారీ కోసం ఈ దేశ దారుణ చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ ఎండి మోయిజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఉపసర్పంచ్ పెందోట రాజు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి సముచిత స్థానం దక్కేనా?..

**- "25 ఏళ్లు"గా కాంగ్రెస్ పార్టీలో "సేవలు"..**

**- "కార్యకర్త" నుండి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎదిగిన "సత్య ప్రసన్న రెడ్డి"**

**సూర్య రామడుగు**

కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత కొన్ని శాఖలలో మాత్రమే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. మిగిలిన వాటిని భర్తీ చేయలేదు. కాగా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికినామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ కర్గే కేసి వేణుగోపాల్ సీఎం రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని హై కమాండ్ ఆదేశించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమైన మంత్రులు నాయకులతో సమావేశంలో చర్చించి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియలు వేగవంతం చేశారు. సామాన్య కార్యకర్త నుండి నేడు జిల్లా మహిళా





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో 25 ఏళ్లుగా విశేషంగాసేవలు చేస్తూనే ఉన్నారు. 2002లో కాంగ్రెస్ పార్టీలో యూత్ సభ్యత్వం పొందారు. తదనంతరం గ్రామ ఎంపీటీసీ 1 గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేసి ఎంపీటీసీగా గెలుపొందింది. స్వతంత్ర ఎంపీటీసీ ల ఫోరం ఏర్పాటు చేసి మండలంలో సమస్యలపై పోరాడారు. 2019లో గోపాల్ రావు పేటసర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. 2019-24 కాలంలో సర్పంచ్ గా విధులు నిర్వర్తించారు. 2020-21లో పంచాయతీరాజ్ సంఘటనగా విధులు నిర్వర్తించారు. 2021లో కాంగ్రెస్ పార్టీలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికై రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో విస్తృతంగా ప్రచారం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎంపీటీసీల ఫోరం విపక్షాల సంఘం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీల సభ్యులతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై సమస్యలపై ఎక్కుపెట్టి ఉద్యమం చేపట్టింది. కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో సర్పంచ్ ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి 313 మంది సర్పంచ్ సభ్యులలో ఒక్కరే మహిళా ప్రజాప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీలో విస్తృతంగా పనిచేశారు. ఎంపీటీసీగా ఉన్న కాలంలో సర్వసభ్య సమావేశాలలో కర్ర సత్య ప్రసన్నారెడ్డి అప్పటి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభను సమస్యలపై సంధించి ఉక్కిరిబిక్కి చేశారు.. పదేళ్ల బిఆర్ ఎస్ కాలంలో మహిళా ప్రజా ప్రతినిధిగా ఉండి సమస్యలపై ఎక్కుపెట్టి అటు అధికారులను ఇటు ప్రజా ప్రతినిధులను సైతం కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఎప్పటికప్పుడు సమస్యలను సంధిస్తూ వణుకు పుట్టించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా మండల కమిటీలను కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయిలో నియమించి మహిళలను ఉత్తేజపరిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఓ సామాన్య కార్యకర్త నుండి 25 ఏళ్లుగా పార్టీకి విశేషంగా సేవలు చేస్తున్న కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీలు కార్యకర్తలు ప్రజలు కోరుతున్నారు.

# పేదల సొంతింటి కలకు శ్రీకారం

**- కోనరావుపేటలో గృహప్రవేశాల సందడి**

**సూర్య కోనరావుపేట**

పేదల సొంతింటి కలలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. కోనరావుపేట మండలంలోని మర్తన్నపేట, మల్కాపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో చిన్నన్న పెద్దన్న మల్లికార్జున స్వామి వారి కళ్యాణం సందర్భంగా నిర్వహించిన నల్ల పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడిన ఆది శ్రీనివాస్, పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



అందిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. స్థలం లేని వారికి కూడా ఇళ్లు మంజూరు చేసే చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ సహా పలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్త ఇళ్లు పొందిన లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేశారు. కొనరావుపేట మండలంలో జరిగిన ఈ గృహప్రవేశాలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ మాజీ ఛైర్మన్ బండ నర్సయ్య, మాజీ జడ్పీటిసి గొట్టే రుక్మిణి, సర్పంచులు దీప, దేవరాజు, పన్నాల లక్ష్మారెడ్డి, కాశీరాం, మార్కెట్ డైరెక్టర్లు గొట్టిపర్తి లత, వెంగలి వెంకన్న, అజీమ్ పాషా, నాయకులు బైరగొని నందు గౌడ్, కర్రోళ్ల భాస్కర్, కచ్చకాయల బాలరాజు, ఐదరి శ్రీనివాస్, బొర్ర రవీందర్, కుంట శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, కార్తిక్ గౌడ్, వినయ్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ వైస్ ఛైర్మన్ కుంట పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

**- ఎస్సీ వర్గీకరణ సాధనలో అమరవీరుల త్యాగం చిరస్మరణీయం**

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లె బాబు మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాదిగ తదితర నాయకులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల పాటు సాగిన పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగం వలననే వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా వారి త్యాగాన్ని స్మరించుకుంటున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన దీర్ఘకాల ఉద్యమం ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని నాయకులు గుర్తుచేశారు. అమరవీరుల ఆశయ సాధన కోసం మరింత కట్టుదిట్టంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమం ముగింపులో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ కుల సంఘం పెద్దలు, కార్యకర్తలు పాల్గొని అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సమయపాలనను తప్పకుండా పాటించాలి

**సూర్య రెంజల్**



అంగన్వాడి కార్యకర్తలు సమయపాలనను తప్పకుండా పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తల సెక్టార్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడి కార్యకర్తలు అందరూ సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం వంట చేయాలని తెలిపారు. ప్రతి నెల ఐదవ తేదీ లోపు పిల్లలకు బరువులు తీసి, బరువు తక్కువగా ఉన్న పిల్లలను పీహెచ్సీ కి రిఫర్ చేయాలన్నారు. బాల అమృతం, గుడ్లు పంపిణీ చేయాలని, ప్రతి ఒక్కరూ ఫోన్లో రెండు యాప్ లలో ఎన్ హెచ్ టి ఎస్ మరియు పోషణ ట్రాకర్ లో ప్రతిరోజు పిల్లల మరియు గర్భిణీ, బాలింతల హాజరు నమోదు ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవాని పేటలో ముగిసిన ఎల్లమ్మ ఉత్సవాలు

**-మారు నైవేద్యం సమర్పించిన ఆలయ కమిటీ, గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధులు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవాని పేటలో ఆదివారం ఎల్లమ్మ అమ్మవారికి మారు నైవేద్యాన్ని ఆలయ కమిటీ ప్రతి నిధులతో పాటు, గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు పాల్గొని సమర్పించారు. కళాకారులు ఎల్లమ్మ ఆలయం ముందు పట్నం వేసి మారు నైవేద్యం ఒగ్గు కథ తో ఎల్లమ్మకు సమర్పించారు. గత వారం రోజులుగా ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు ఇంటికొక బోనాన్ని ఎల్లమ్మకు ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక మాత ఎల్లమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు అధ్యక్షులు, అక్కల మల్ల గౌడ్, ఉపాధ్యక్షులు సూరన్న గారి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్కల శేఖర్ గౌడ్, కోశాధికారి ఆశన్న గారి బాలరాజు గౌడ్, పెద్దస్వామి గౌడ్, చిన్న స్వామి గౌడ్, మహేందర్ గౌడ్, గౌడ సంఘం, గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు చంద్రం గౌడ్, కర్రోల్ల రాజా గౌడ్, నారా గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట యువకుడికి రాష్ట్ర స్థాయి 'గోల్డెన్ నంది' అవార్డ్

**- సామాజిక సేవకు అరుదైన గుర్తింపు**

**- మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన డాక్టర్ కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ సామాజిక సేవలో తనదైన ముద్రవేసి రాష్ట్ర స్థాయి "గోల్డెన్ నంది అవార్డు-2026"ను అందుకున్నారు. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డు ప్రదానోత్సవం హైదరాబాద్లోని బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్నందుకు అనిల్ కుమార్ను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఉగాది పురస్కారాల వేడుకలో భాగంగా మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ ఆయనకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ,... తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మరింత అంకితభావంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్ర స్థాయిలో గౌరవం పొందడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

